**శ్రీలంకకు భారత ఉపరాష్ట్రపతి పర్యటన (ఏప్రిల్ 19-20, 2026)**

ఏప్రిల్ 20, 2026

భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ 19 నుంచి 20 ఏప్రిల్, 2026 వరకు శ్రీలంక పర్యటనలో ఉన్నారు. ఆయనతో పాటు మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి మంత్రిత్వ శాఖ, అలాగే పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్ గారు, అలాగే గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు డా. కె. లక్ష్మణ్ గారు, డా. మేధా విశ్రమ్ కులకర్ణి గారు కూడా పాల్గొన్నారు. ఇది భారత ఉపరాష్ట్రపతి శ్రీలంకకు చేసిన తొలి ద్వైపాక్షిక పర్యటన. గతంలో అనగా అక్టోబర్ 2000 సంవత్సరంలో, అప్పటి భారత ఉపరాష్ట్రపతి శ్రీ కృష్ణ కాంత్ గారు శ్రీలంక మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే గారి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు శ్రీలంకలో పర్యటించారు.

2. ఏప్రిల్ 19న గౌరవనీయ ఉపరాష్ట్రపతి, కొలంబోలోని అధ్యక్ష సచివాలయంలో శ్రీలంక అధ్యక్షుడు గౌరవనీయులు అనుర కుమార దిసనాయకను కలిశారు. ఇద్దరు నేతలు శ్రీలంకలో భారత్ చేపట్టిన వివిధ అభివృద్ధి సహకార ప్రాజెక్టుల పురోగతితో పాటు, అక్కడ కొనసాగుతున్న ద్వైపాక్షిక కార్యక్రమాలను కూడా సమీక్షించారు. 2025 నవంబర్-డిసెంబర్ నెలల్లో సంభవించిన దిత్వా తుఫాను కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఉత్తర రైల్వే లైన్ పునరుద్ధరణ తర్వాత రైలు సేవలు మళ్లీ ప్రారంభమైనందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అందించిన 5 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంట్‌తో పునరుద్ధరణ పనులు నిర్వహించబడ్డాయి. గౌరవనీయులు భారత ఉపరాష్ట్రపతి మరియు శ్రీలంక అధ్యక్షుడు దిత్వా తుఫాను వల్ల జరిగిన విధ్వంసం తర్వాత కీలక రహదారి అనుసంధానాన్ని పునరుద్ధరించినందుకు, ఆపై మరో మూడు బైలీ వంతెనల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గానూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటన సందర్భంగా సందర్శించిన ఈ పూర్తైన ఈ బేలీ వంతెనలను, దిత్వా తుఫాను అనంతరం పునర్నిర్మాణం మరియు పునరావాసం కోసం భారత్ అందించిన 450 మిలియన్ అమెరికన్ డాలర్ల సహాయ ప్యాకేజీలో భాగంగా భారత సైన్యం వీటిని నిర్మించింది. భారత ఉపరాష్ట్రపతి, భారతదేశం నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో శ్రీలంక చేరాలని నిర్ణయించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

3. శ్రీలంక ప్రధాన మంత్రి డాక్టర్ హరిణి అమరసూర్య గారు, భారత ఉపరాష్ట్రపతి గారి గౌరవార్థం భోజన విందును ఏర్పాటు చేశారు. ఇరువురు నేతలు భారతదేశం, శ్రీలంక మధ్య ఉన్న లోతైన నాగరిక సంబంధాలను గురించి, ఈ బంధాలను సజీవంగా ఉంచుతున్న ప్రజల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల గురించి చర్చించారు. భారత ఉపరాష్ట్రపతి మరియు శ్రీలంక ప్రధాన మంత్రి (వీరు విద్యా మంత్రి కూడా) గారు, సిలోన్ ఎస్టేట్ వర్కర్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ (CEWET) స్కాలర్‌షిప్ పథకం కింద మద్దతు పరిధిని పెంచడానికి సంబంధించిన ప్రకటనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టేట్ కార్మికుల పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా, స్కాలర్‌షిప్‌ల సంఖ్యను 350 నుంచి 700కు పెంచడంతో పాటు, A-లెవల్ విద్యార్థులకు నెలవారీ ఉపకారవేతనాన్ని LKR 2500కి, అలాగే ఉన్నత విద్యను అభ్యసించే వారికి LKR 7500కు పెంచారు.

4. గౌరవ ఉపరాష్ట్రపతి ఏప్రిల్ 19న కొలంబోలో ప్రతిపక్ష నాయకులు సజిత్ ప్రేమదాసను కలవడంతో పాటు, గౌరవ ఉపరాష్ట్రపతి భారత సంతతి తమిళ మరియు శ్రీలంక తమిళ రాజకీయ పార్టీల నాయకులతో కూడా సంభాషించారు.

5. భారత ఉపరాష్ట్రపతి, కొలంబోలోని న్యూ కథిరేశన్ హాల్‌లో జరిగిన ఒక సామూహిక సత్కార కార్యక్రమంలో ప్రవాస భారతీయులకు చెందిన సుమారు 1000 మందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో, శ్రీలంకలోని 4వ తరం వరకు ఉన్న భారతీయ మూలాలు కలిగిన తమిళులకు (IOTలు) మాత్రమే ప్రస్తుతం వర్తిస్తున్న OCI కార్డు అర్హతను, 5వ మరియు 6వ తరం వారికి కూడా విస్తరిస్తున్నట్లు గౌరవ ఉపరాష్ట్రపతి ప్రకటించారు. శ్రీలంక ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్లకు స్థానిక గుర్తింపు అందించడం ద్వారా OCI ప్రక్రియను సరళీకరిస్తున్నట్లు గౌరవ ఉపరాష్ట్రపతి ప్రకటించారు. శ్రీలంక ప్రభుత్వం జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, భారతదేశం-శ్రీలంక పాస్‌పోర్ట్‌లు లేదా కొలంబోలోని భారత హై కమిషన్ మరియు క్యాండీలోని భారత సహాయ హైకమిషన్‌లో నిర్వహించబడిన రిజిస్ట్రేషన్ రికార్డులతో సహా ఈ డాక్యుమెంట్ల ఆధారంగా ఇకపై OCI కార్డులు జారీ చేయబడతాయి. ఇది శ్రీలంకలో భారతీయ ప్రవాసుల దీర్ఘకాలిక అభ్యర్థన మరియు IOTలు, ముఖ్యంగా ఎస్టేట్ కార్మికులకు ప్రయోజనం చేకూరుస్తుంది. గౌరవనీయ ఉపరాష్ట్రపతి గారు వర్చువల్ విధానంలో ప్రారంభించి చివరి విడతగా 145 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించారు. దీంతో తోటల ఎస్టేట్ కార్మికుల కోసం 4000 ఇళ్లను నిర్మించిన ఇండియన్ హౌసింగ్ ప్రాజెక్ట్ మూడవ దశ పూర్తయింది. సుమారు 1835 కోట్ల (దాదాపు LKR 62.75 బిలియన్) వ్యయంతో చేపట్టిన భారత గృహనిర్మాణ ప్రాజెక్ట్, శ్రీలంకలో ఒక ప్రధాన గ్రాంట్ సహాయ ప్రాజెక్ట్‌గా ఉండి, భారత ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద విదేశీ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ చొరవలో భాగంగా ఇప్పటికే 50,000 ఇళ్లు పూర్తి అయ్యాయి, మరిన్ని 10,000 ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి..

6. గౌరవ ఉపరాష్ట్రపతి కథిరేశన్ ఆలయం మరియు గంగారామయ ఆలయాలలో కూడా నివాళులర్పించారు; ఈ ఆలయాలలో 2026 ఫిబ్రవరిలో గుజరాత్‌లోని దేవనిమోరి నుండి తీసుకువచ్చిన గౌతమ బుద్ధుని పవిత్ర అవశేషాలను చూడవచ్చు.

7. ఏప్రిల్ 20న గౌరవనీయ ఉపరాష్ట్రపతి శ్రీలంకలోని నువారా ఎలియా జిల్లా, రగాలాలోని లిడిల్స్‌డేల్ ఎస్టేట్‌లో ఇండియన్ హౌసింగ్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన ఇళ్లను సందర్శించారు. అక్కడ, అతను లబ్ధిదారుల కుటుంబాలతో సంభాషించారు, IHP ఫేజ్-III కింద 166 ఇళ్లను నిర్మించిన గ్రామాన్ని సందర్శించారు.

8. నువారా ఎలియాలో వీరు సీత అమ్మన్ ఆలయాన్ని కూడా సందర్శించారు. ఇది రామాయణంతో ముడిపడి ఉన్న కీలక ప్రదేశం, రావణుడు మాత సీతను ఈ అశోక వాటికలోనే బందీగా ఉంచాడని నమ్ముతారు.

9. OCI కార్డులపై ప్రకటనలతో పాటు, భారతీయ గృహనిర్మాణ ప్రాజెక్టుల దశ-III కూడా పూర్తయింది, పునరుద్ధరించబడిన ఉత్తర రైల్వే లైన్ పై రైలు సేవలను తిరిగి ప్రారంభించడం, 3 బేలీ వంతెనలను స్థాపించడం మరియు CEWET స్కాలర్‌షిప్ విస్తరణతో పాటు, శ్రీలంక భారతదేశం నేతృత్వంలోని అంతర్జాతీయ బిగ్ క్యాట్

అలయన్స్‌లో చేరాలని నిర్ణయించింది, ఈ సందర్శన సమయంలో ఈ కింది MoUలు కూడా మార్పిడి చేయబడ్డాయి:

i. తూర్పు ప్రావిన్స్ కోసం బహుళ-రంగాల గ్రాంట్ సహాయం కింద ఆరు ప్రాధాన్యత గల ప్రాజెక్టులపై MoU.

ii. ముల్లైతీవులో జిల్లా స్థాయి జనరల్ హాస్పిటల్‌లో నాలుగు అంతస్తుల మెడికల్ వార్డ్ సముదాయం నిర్మాణం కోసం MoU.

10. శ్రీలంక, భారతదేశం యొక్క 'నైబర్‌హుడ్ ఫస్ట్' పాలసీ, అలాగే విజన్ మహాసాగర్‌లోనూ ముఖ్య భాగస్వామిగా కొనసాగుతోంది. భారత ఉపరాష్ట్రపతి శ్రీలంకకు చేసిన ఈ తొలి ద్వైపాక్షిక చారిత్రాత్మక పర్యటన, ఇరు దేశాల మధ్య ఇటీవలి ఉన్నత-స్థాయి పరస్పర చర్చలను, సంభాషణలను అనుసరిస్తుంది మరియు భారత్, శ్రీలంక మధ్య శతాబ్దాలుగా ఉన్న ప్రజల మధ్య బంధాలను మరింత బలపరుస్తుంది.

**కొలంబో**

**ఏప్రిల్ 20, 2026**